క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

వీరఘట్టం: నవగాం, వీరఘట్టం విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్నట్లు ట్రాన్స్ కో ఈఈ టీజీకే మూర్తి ఓ ప్రకటనలో గురువారం వెల్లడించారు. విద్యుత్ లైన్ల మెయింటెనెన్స్ పనుల నేపథ్యంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కలిగే ఈ అంతరాయానికి చింతిస్తున్నామని, బాధిత గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు.

గాయత్రి పీఠంలో ప్రత్యేక పూజలు


పూజలు చేస్తున్న భక్తులు

కురుపాం: వసంత పంచమి సందర్భంగా స్థానిక మాతా భగవతీదేవీ గాయత్రి శక్తిపీఠంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులతో అన్నప్రాసన, అక్షరాభ్యాసం, అన్నసమారాధన కార్యక్రమాలు చేపట్టారు.

రాజ్యాంగ స్ఫూర్తి ప్రదాత అంబేడ్కర్


అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సబ్‌కలెక్టర్ నూరుల్ కమర్

పాలకొండ రూరల్: రాజ్యాంగ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని సబ్‌కలెక్టర్ నూరుల్ కమర్ కొనియాడారు. మండలంలోని భాసూరు గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా అంబేడ్కర్ రాజ్యాంగ రచన చేశారన్నారు. దేశంలోని అతికొద్దిమంది మేధావుల్లో అంబేడ్కర్ ప్రథములన్నారు. యువత, విద్యార్థులంతా రాజ్యాంగ పరిరక్షణకు తోడ్పడుతూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో దళితసేన రాష్ట్ర అధ్యక్షుడు పాల్తేటి పెంటారావు, రవి సిద్ధార్థ, సీహెచ్ సూర్యం, ఎస్.జయమణి, సురేష్, కె.రామ్‌గోపాల్, కె.వేణు, ఎన్ని రాజు, యామల సతీష్, బత్తిన మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు


చికిత్స పొందుతున్న సంతోష్‌కుమార్, సూర్యకాంతం

పార్వతీపురం: పార్వతీపురం పట్టణం సమీపంలోని నర్సిపురం విజయబ్యాంకు వద్ద గురువారం ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టడంతో ఇద్దరు గాయపడ్డారు. వివరాలిలా ఉన్నాయి. బాడంగి మండలం వాడాడ గ్రామానికి చెందిన కాకినాడ సంతోష్‌కుమార్, కాకినాడ సూర్యకాంతంలు కోమటిపల్లిలో పెండ్లికార్డులు పంచి పార్వతీపురం ద్విచక్రవాహనంపై వస్తుండగా పార్వతీపురం నుంచి సీతానగరం వెళ్తున్న కారు, వారి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వారిద్దరి కాళ్ళుచేతులకు బలమైన గాయాలయ్యాయి. ఈ మేరకు స్థానికులు 108 వాహనంద్వారా పార్వతీపురం జిల్లా ఆస్పత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై ఆస్పత్రి ఔట్‌పోస్టు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుచ్చిమిలో బంగారమ్మ విగ్రహ ప్రతిష్ట

సీతానగరం: మండలంలోని గుచ్చిమి గ్రామంలో వేదపండితుడు కర్రి వెంకటరమణ పంతులు ఆధ్వర్యంలో నిర్మించిన బంగారమ్మ పేరంటాలు గుడిలో విగ్రహ ప్రతిష్ట జరిగింది. మూడు రోజులుగా పేరంటాలు గుడి ప్రతిష్ట మహోత్సవాలు జరుగుతుండగా గురువారం యాగపూజలు నిర్వహించి పేరంటాలు విగ్రహాన్ని గుడిలో ప్రతిష్టించారు. ఈ మేరకు అర్చకుడు కర్రి వెంకటరమణ మాట్లాడుతూ తమ ఇలవేల్పు బంగారమ్మ పేరంటాలు గుడి నిర్మించాలని సంకల్పించి లోకకల్యాణార్థం గుడి ప్రతిష్ట మూడు రోజులు గావించి విగ్రహ ప్రతిష్టను పురస్కరించుకుని వివిధగ్రామాలకు చెందిన వేలాది మంది భక్తులకు అన్న ప్రసాదాలు వితరణ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలకు పేరంటాలు ఆశీస్సులు అందివ్వాలని కోరుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో అర్చకుడు కర్రి వెంకటరమణ కుటుంబసభ్యులు, సాయిసేవకులు పాల్గొన్నారు.


వీరఘట్టం: కార్యక్రమంలో ఎంపీపీ వెంకటరమణ నాయుడు, ఎంపీడీఓ


భామిని: జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న బత్తిలి ఎస్ఐ అమ్మన్‌రావు


సీతంపేట: డిగ్రీ కళాశాలలో జెండా ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ జీవన్‌జ్యోతి


సీతంపేట: ఐటీడీఏలో త్రివర్ణపతాకం ఆవిష్కరిస్తున్న పీఓ నవ్య


పాలకొండ రూరల్: జాతీయ జెండా ఆవిష్కరణలో ప్రజాప్రతినిధులు

ఉప్పొంగిన దేశభక్తి

వాడవాడలా గురువారం నిర్వహించిన గణతంత్ర వేడుకలతో దేశభక్తి ఉప్పొంగింది. ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ పార్టీల ఆఫీసులు, విద్యాసంస్థల ప్రాంగణాలు మువ్వన్నెల జెండా రెపరెపలతో మురిశాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ పతాకం ఎగురవేసి, జెండావందనం చేశారు. అనంతరం గణతంత్ర దినోత్సవ ప్రత్యేకతను తెలియజేసి, రాజ్యాంగ పరిరక్షణకు మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పలుచోట్ల చేపట్టిన పరేడ్, సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి.

–పాలకొండ, కురుపాం సాక్షి నెట్‌వర్క్


భామిని: ఆకట్టుకున్న మోడల్ స్కూల్ విద్యార్థుల విన్యాసం


గుమ్మలక్ష్మీపురం: తహసీల్దార్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు


గుమ్మలక్ష్మీపురం: రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న స్థానికులు


గరుగుబిల్లి: జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ అజురఫీజాన్, ఎంపీడీఓ పైడితల్లి


కురుపాం: జెండా ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తి ఆంజనేయులు


వీరఘట్టం: జెండావందనం చేస్తున్న తహసీల్దార్ సత్యనారాయణ, తదితరులు


వీరఘట్టం: జెండావందనం చేస్తున్న తహసీల్దార్ సత్యనారాయణ, తదితరులు


గరుగుబిల్లి: డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన కళాశాలలో జెండా ఆవిష్కరిస్తున్న అసోషియేట్ డీన్ ప్రసన్నకుమార్


పాలకొండ: కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి విజయ్‌రాజ్‌కుమార్ తదితరులు


పాలకొండ: మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పిస్తున్న సబ్‌కలెక్టర్ నూరుల్ కమర్


భామిని: ఆకట్టుకున్న బాలల ప్రదర్శన


పాలకొండ: పోలీస్‌స్టేషన్‌లో చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేస్తున్న డీఎస్పీ కృష్ణారావు


కొమరాడ: తహసీల్దారు కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

దేశభక్తి చాటుకున్న కొత్తజంట


గణతంత్ర వేడుకల్లో నవదంపతులు పాల్గొని, దేశభక్తి చాటుకున్నారు. భామిని మండలంలోని అనంతగిరికి చెందిన జి.శివ, సాదికల వివాహం గురువారం జరిగింది. పెళ్లయిన కొద్దిసేపటికే ఆ గ్రామ పాఠశాలలో జరిగిన రిపబ్లిక్ డే కార్యక్రమానికి కొత్తజంట హాజరై, అందరినీ ఆశ్చర్యపరిచింది. దేశం పట్ల వారికున్న గౌరవభావం చూసి, గ్రామస్తులు మెచ్చుకుంటున్నారు. –భామిని

సరస్వతీదేవి విగ్రహావిష్కరణ

పాలకొండ రూరల్: మండలంలోని ఎల్.ఎల్.పురం గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సరస్వతీదేవి విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించారు. సర్పంచ్ ద్వారపూడి కుమార్ మాట్లాడుతూ చదువుల తల్లి అయిన సరస్వతీదేవి విగ్రహాన్ని పాఠశాలలో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులంతా క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలన్నారు. బాగా చదువుకుని తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెచ్ఎం జయప్రదం, ఉపాధ్యాయులు సురేష్, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.


విగ్రహావిష్కరణలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ సిబ్బంది

శరవేగంగా సచివాలయ భవన నిర్మాణం



భామిని: మండల కేంద్రంలో రెండో సచివాలయ భవన నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. గురువారం పీఆర్ ఏఈఈ జి.గౌరీశంకర్ పర్యవేక్షణలో స్లాబ్ పనులు జరిగాయి. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి, వినియోగంలోకి తీసుకువస్తామని ఏఈఈ తెలిపారు.

సచివాలయ స్లాబ్ పనుల దృశ్యం

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ట

పాలకొండ రూరల్: మండలంలోని అంపిలి గ్రామ రామాలయంలో సీతారామలక్ష్మణ సమేత ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అంతకుముందు అర్చకులు దార్లపూడి లక్ష్మీప్రసాద శర్మ, హరిచంద్ర పాడి నేతృత్వంలో కలశపూజ, పూర్ణాహుతి, గోపూజ, ప్రాణ ప్రతిష్ట చేసి, విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమం చూసేందుకు భక్తులు పోటీపడ్డారు.


సీతారామలక్ష్మణ సమేత ఆంజనేయ విగ్రహాన్ని తీసుకువస్తున్న భక్తులు

లక్ష్మీనృసింహస్వామికి తమలపాకులతో అర్చన


లక్ష్మీనృసింహస్వామికి పూజలు చేస్తున్న అర్చకుడు శ్రీనివాసాచార్యులు

సీతానగరం: మండలకేంద్రంలోని సువర్ణముఖినది ఒడ్డున వేంచేసిన లక్ష్మీనృసింహ స్వామిని తమలపాకులతో గురువారం అర్చించారు. ఆలయ ప్రధాన అర్చకుడు పి.శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ తమలపాకులు, తులసీదళాలు, పూలతో లక్ష్మీనృసింహ స్వామివారిని అలంకరించి అర్చించినట్లు చెప్పారు. స్వామివారికి ప్రీతికరమైన గురువారం రోజున ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం, మొక్కులు తీర్చుకోవడానికి భక్తులు రావడం ఆనవాయితీగా వస్తోందన్నారు. స్వామివారిని వేలాదిమంది భక్తులు దర్శించి ప్రత్యేక పూజలు చేశారని చెప్పారు. భక్తులు మాట్లాడుతూ స్వామివారిని పూజించడానికి దూర ప్రాంతాల నుంచి వచ్చామని తెలియజేశారు. పూజల్లో పాల్గొనే భక్తులందరికీ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

సాలూరు: పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి మఠం ఆవరణలో గల జ్ఞానసరస్వతి ఆలయంలో వసంతి పంచమి సందర్భంగా గురువారం సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. చిన్నారుల తల్లిదండ్రులు, బంధువుల రాకతో ఆలయంలో సందడి వాతావరణం నెలకొంది. చిన్నారులతో అర్చకులు, తల్లిదండ్రులు శాస్త్రోక్తంగా అక్షరాలు రాయించారు.

సామూహిక అక్షరాభ్యాసం

పాలకొండ రూరల్: సరస్వతీదేవి జన్మదినం పురస్కరించుకుని, స్థానిక నక్కలపేటలోని సరస్వతీ ఆలయంలో వసంత పంచమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పలువురు దంపతులు తమ చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో అర్చకులు పత్రి శరత్ తదితరులు పాల్గొన్నారు.


చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాసం చేయిస్తున్న దృశ్యం

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

పాలకొండ రూరల్: ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వాహనదారులకు ఎస్ఐ బి.శివప్రసాద్ సూచించారు. పాలకొండ–వీరఘట్టం రోడ్డులో పోలీసులు గురువారం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పరిమితికి మించి ప్రయాణికులతో అటువైపుగా వస్తున్న ఆటోను ఆపి, డ్రైవర్‌కు అపరాద రుసుం విధించారు. అనంతరం ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. అధిక లోడు, పరిమితికి మించి ప్రయాణికులతో వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలతో బయటకు వచ్చేటప్పుడు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ, సీ–బుక్‌లు, పొల్యూషన్ వంటి ధ్రువపత్రాలు వెంట తీసుకురావాలన్నారు.

దుస్తుల వితరణ

కొమరాడ: మండలంలోని కుంబికోట పాఠశాలలో పలువురు పేద విద్యార్థులకు మండలంలోని చెక్కవలస గ్రామంలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నూకశెట్టి గురువారం దుస్తులు వితరణ చేశారు. ఏటా రిపబ్లిక్ డే రోజున విద్యార్థులకు తనకు తోచినంత సాయమందించడం చాలా ఆనందంగా ఉందని దాత అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగమణి, శైలజ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు దుస్తులు అందజేస్తున్న ఉపాధ్యాయుడు నూకశెట్టి

ముమ్మరంగా వరినాట్లు


మండలంలోని బత్తిలి, కాట్రగడ–బి, బొమ్మిక గ్రామాల్లో రబీ వరినాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. కూలీలు సరదాగా పాటలు పాడుకుంటూ వరినాట్లు వేయడంలో నిమగ్నం కావడం విశేషం.
భామిని: